# వైఎస్సార్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

కడప శుక్రవారం 24 నవంబరు 2023


## మదనపల్లెలో పెరిగిన టమోటా ధరలు కిలో రూ.44లు



మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :
మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో టమోటా ధరలు గత నాలుగు రోజులుగా పెరిగాయి. గురువారం మార్కెట్‌యార్డులో ఒకటవ రకం టమోటా కిలో రూ.44లు ధర పలికింది. రెండవరకం కిలో రూ.34లు ధర పలికింది. ఇన్నాళ్ళు ధరలు లేక నష్టాలు చవిచూసిన రైతాంగానికి గత వారం రోజులుగా ధరలు పెరగడంతో రైతులు కాస్త ఊరట చెందుతున్నారు. భయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఉండడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. మొదటిరకం 10కిలోల బాక్స్ రూ.390నుంచి 440లు, రెండవ రకం రూ.280 నుంచి 340ల వరకు ధరలు పలికాయి. మార్కెట్‌యార్డుకు సాధారణంగా టమోటాలు 500నుంచి 600 మెట్రిల్ టన్నుల వరకు వచ్చేవి. అలాంటివి ప్రస్తుతం మార్కెట్‌కు 201మెట్రిక్ టన్నులు రావడం వల్ల టమోటాకు డిమాండ్ వచ్చిందంటూ పలువురు చెబుతున్నారు. ఇంకా ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు. టమోటా మార్కెట్‌యార్డు వ్యాపారా లావాదేవీలకు రాష్ట్రంలోనే పేరు పొందింది. ఇక్కడ నుంచి టమోటాలు తమిళనాడు, ఒడిస్సా, కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్రలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి అవుతాయి. మదనపల్లె రెవెన్యూ

## పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి
### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, నవంబరు 23 ప్రభాతవార్తః వాల్మీకిపురంలో నూతనంగా నిర్మించిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణపనులను స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరిశీలించారు.

ఈసందర్భంగాఈసందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, పనులు త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. వైద్యులు కూడా విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూపేదలకు వైద్యసేవలు అందించాలన్నారు. వైద్యులు డాక్టర్ రవిచందర్, నీళ్ల భాస్కర్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం
# రూ.215 కోట్లు

- 18 చెరువులకు నీరు
- పెనగలూరు, చిట్వేలి మండలాలు సస్యశ్యామలం
- రూ.6కోట్లతో పెనగలూరు పెద్ద చెరువు పనులు



రాజంపేట, నవంబరు 23, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరు నియోజకవర్గానికి మహర్ధశ వచ్చింది. నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి మండలాలలోని చెరువులు నీటితో నిండి నిగ నిగలాడుతున్నాయి. వీటికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.215 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ విషయమై అన్నమయ్య జిల్లా నీటిపారుదల శాఖ ఈఈ వెంకటరామయ్య గురువారం 'ప్రభాతవార్త'కు తెలిపారు. ప్రభుత్వం సాగునీటి కోసం మంజూరు చేసిన రూ.215 కోట్ల నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టి సోమశిల వెనక జలాలను తీసుకొని చెరువులు నింపడం జరుగుతుందన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సోమశిల బ్యాక్ వాటర్ నుంచి 0.65 టీఎంసీల నీటిని రెండు మండలాలలోని 18 చెరువులకు నీటిని నింపడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పెనగలూరు మండలంలో దాదాపు అన్ని చెరువులకు, చిట్వేలి మండలంలోని సుమారు 50% చెరువులకు నీటిని నింపడం సాధ్యమవుతుందన్నారు. ఈ రెండు మండలాలలోని 18 చెరువులకు నీటిని నింపితే దాదాపు 10వేల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీటిని అందించవచ్చన్నారు. దీంతో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి మండలాలలో ఎప్పటికీ సాగునీటి కొరత ఉండే అవకాశం దాపురించదన్నారు. ఈ రెండు మండలాలలోని ఆయకట్టు భూములు పచ్చని పైర్లతో సస్యశ్యామలంగా ఉంటాయన్నారు. వీటితో పాటు గతంలో కురిసిన వర్షాలకు తెగిని పెనగలూరు పెద్ద చెరువు మరమ్మతు పనులు కూడా రూ.6కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులకు వారం రోజుల్లో టెండర్లు పిలవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## విద్యాశాఖాధికారితో విచారణ కమిటీ ఉక్కిరిబిక్కిరి

- డెలివరీ చలానాతో పరారైన అధికారి
- అయోమయంలో విచారణ కమిటీ, కస్తూర్బా యాజమాన్యం
- అధికారి ఆదేశాలు బేఖాతరు - స్కూళ్ల విచారణకు డుమ్మా

రాజంపేట, నవంబరు 23, ప్రభాతవార్త:
విద్యాశాఖలో జరుగుతున్న మండల విద్యాశాఖాధికారి అక్రమాలకు ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలోని విద్యాశాఖ ఉన్నతాధికారులకు పెద్ద సమస్యగా మారింది. గత ఆరు నెలల నుంచి ఓబులవారిపల్లె మండలంలో విద్యాశాఖాధికారిగా అక్రమాలు, అవినీతి, ఆగడాలు 6 నెలలుగా మితిమీరిపోతూ మండలంలోని ఉపాధ్యాయులను విద్య పట్ల ఆసక్తి లేకుండా వివాదాలతో ఊగిసలాడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో బుధవారం ఆర్‌జేడీ వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా డిప్యూటీ విద్యా శాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరు మందితో కలిసి విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ మొదటగా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవినీతి అక్రమాలపై విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ విచారణలో 150 సెట్ల పాఠ్యపుస్తకాలు, జేవీటీపీ కిట్లు పంపిణీ చేసి 202 కిట్లను పాఠశాలకు అందజేసినట్లు అధికారి తప్పుడు రికార్డును రాసుకుంది. విచారణలో ఈ వ్యవహారం బయట పడింది. విచారణలోనే ఉండకూడని ఈ అధికారి ఆమెకు ఇచ్చిన పొరుగు మండలం ఆయన రైల్వేకోడూరు మండలంలోని పాఠశాలల తనిఖీలకు డుమ్మా కొట్టి పై స్థాయి అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతరు చేసినట్లు తెలిసింది. విధులకు డుమ్మా కొట్టడమే కాకుండా అనుమతి లేకుండా విచారణ కమిటీలో ప్రవేశించి అక్కడ బయట పడిన అక్రమాల డెలివరీ నోటీసును చూస్తానని తీసుకొని అధికారుల ముందే పారిపోయినట్లు తెలిసింది. దీంతో విచారణ కమిటటీ, పాఠశాల యాజమాన్యం సుమారు గంటన్నర పాటు ఉక్కిరిబిక్కిరి, అయోమయంలో పడ్డట్లు తెలుస్తోంది. ఈ అధికారిపై గత 3, 4 నెలల క్రితమే అన్నమయ్య జిల్లాకు చెందిన విద్యాశాఖాధికారుల కమిటీ విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ విచారణలో ఉపాధ్యాయులు పెట్టిన ఆరోపణలు 26 మేరకు విచారణలో 26 పైగా అవినీతి అక్రమాలు చేసినట్లు నిర్ధారణై ఆ నివేదికలో కూడా ఆర్‌జేడీకి పంపినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన రెండు షోకాజులు కూడా ఆ అధికారికి పంపినట్లు తెలుస్తోంది. ఇంత తతంగం జరిగినా ఆ అధికారిపై చర్యలు తీసుకోవడం తుంగలో తొక్కి తిరిగి పక్క జిల్లా అయిన కడప నుంచి ప్రత్యేక విచారణ కమిటీని నియమించడం పట్ల ఆయన అంతర రహస్యం అంతుబట్టడం లేదు. గత ఆరు నెలలుగా ఓబులవారిపల్లి మండలంలో విద్యకు విఘాతం కలిగి ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారుల మధ్య వివాదాలు ముదిరి పాకాన పడుతున్నా వీటిని క్షణంలో పరిష్కరించాల్సి న ఆర్‌జేడీ జాప్యం చేయడం పట్ల అంతుపట్టడం లేదు. వివాదానికి ఈ అధికారి ఆజ్యం పోసి పెంచి పోసిస్తున్నట్లు మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడి నోటా వస్తున్న మాటగానే ఉంది. విద్యకు మండలానికే ఆదర్శంగా ఉండాల్సి న ఈ విద్యాశాఖాధికారిణి వ్యవహారశైలి ఒక లేగ దూడతో దొడ్డెడు ఆవులు చచ్చాయన్న చందంగా అనుకోవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలుస్తోంది. ఈ అధికారిణి బుధవారం పొరుగు మండలానికి డుమ్మా కొట్టడంపై డీఈవో పురుషోత్తంను వివరణ కోరగా ఆ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.





## జగన్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం, సామాజిక సాధికారత..

- అణగారిన వర్గాలను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నది సీఎం జగన్ ఒక్కరే..
- డిప్యూటీ సీఎంలు అంజాద్‌బాషా, నారాయణస్వామి, మంత్రి ఆదిమూలపు సురేష్



కడప కార్పొరేషన్, నవంబరు 23, ప్రభాతవార్త: 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో సామాజిక సాధికారతను నినాదంగా కాకుండా ఒక విధానంలా మార్చేసిన గ్రేట్ సీఎం మన జగన్‌మోహన్‌రెడ్డి అని ఉపముఖ్యమంత్రులు ఎస్.బి. అంజాద్‌బాషా, నారాయణస్వామి, మంత్రి ఆదిమూలపు సురేష్‌లు అన్నారు. పేదలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం, సంక్షేమంలో అగ్రపీఠం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్కార్‌లోనే దక్కిందన్నారు. మునుపెన్నడూ లేని చరిత్రను వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం సాధించిందని తెలిపారు. అణగారిన వర్గాలను సొంతం చేసుకొని వారి ఉన్నతికి విశేసంగా కృషి చేశారన్నారు. గురువారం కడప నియోజకవర్గం నలుమూలల నుంచి అశేష జనం తరలిరావడంతో కడప నగరం జనసంద్రమైంది. సామాజిక సాధికార యాత్ర వెంట వేలాదిగా జనం నడిచారు. డిప్యూటీ సీఎం, కడప ఎమ్మెల్యే అంజాద్‌బాషా ఆధ్వర్యంలో జరిగిన సభలో ఎంపీ అవినాష్రెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి ఆదిమూలపు సురేష్, మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రమేష్ యాదవ్, పోతుల సునీత, కార్పొరేషన్ల ఛైర్మన్లు పులి సునీల్‌కుమార్, యానాదయ్య, మల్లికార్జునరెడ్డిలు బహిరంగంగా మాట్లాడారు. చంద్రబాబు హయాంలో ఒక్క మైనార్టీ సోదరుడికి అధికార పదవుల్లో అవకాశం లేదు. కానీ జగనన్న హయాంలో మైనార్టీలకు శాసనసభ, శాసనమండలి, కార్పొరేషన్లలో పదవులు వచ్చాయని గుర్తు చేశారు. నమ్మించి మోసం చేయడం చంద్రబాబు నైజమని విమర్శించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా సీఎం జగన్ అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. కడప జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి వివిధ పథకాల ద్వారా రూ.7984.48 కోట్లు, మైనార్టీలకు రూ.508 కోట్లు అందాయి. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు సయ్యద్ ముంతాజ్ బేగం, నిత్యానందరెడ్డి, వైకాపా నాయకులు అఫ్జల్‌ఖాన్, సీహెచ్ వినోద్‌కుమార్, డా.సోహేల్, అహ్మద్ బాషా, ఏ1 నాగరాజు, అర్జున్, కార్పొరేటర్లు, కార్పొరేషన్ ఛైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి
### చెందాలంటే మళ్లీ సీఎంగా జగన్ రావాలి..- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం, నవంబరు 23, ప్రభాతవార్త: పేదలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మళ్లీ సీఎంగా జగన్ రావాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నల్లగుట్టపల్లె సచివాలయం వద్ద ఆ గ్రామ సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. నల్లగుట్టపల్లె సచివాలయం పరిధిలో వివిధ పథకాల ద్వారా జరిగిన అభివృద్ధిని తెలిపే బోర్డును శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించి ఏఏ పథకం ద్వారా ఎంత మేలు జరిగిందో ప్రజలకు వివరించారు. జగన్ పాలనలో ప్రతి నెలా 1వ తేదీన తెల్లారకముందే అవ్వా తాతలకు పెన్షన్ అందుతోందన్నారు. 45 ఏళ్లు దాటిన అక్క చెల్లెమ్మలకు ఏటా రూ.18750 అందుతోందన్నారు. చంద్రబాబు పాలనలో డ్వాక్ర రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మోసగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథంరెడ్డి, మాజీ ఎంపీపీ గడికోట జనార్దన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, స్థానిక సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, ఎంపీడీవో హైదర్‌వల్లీ, ఈవోపీఆర్డీ, ఉషారాణి, మండల అధికారులు, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, సర్పంచులు రామాంజులు, వెంకటరెడ్డి, స్థానిక నాయకులు సత్యా యాదవ్, శ్రీధర్‌రెడ్డి, పెద్ద సుబ్బరాయుడు, ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసులపై నిరాధార ఆరోపణలు చేయడం తగదు

- మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిని అరెస్టు చేసే క్రమంలో చట్ట పరిధిలో పోలీసుల విధులు- జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ వెల్లడి




కడప క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త: పోలీసులపై జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు పోలీసులపై చేసిన వ్యాఖ్యలు నిరాధారమని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంంద్రనాథ్‌రెడ్డిని అరెస్టు చేసే క్రమంలో పోలీసులు చట్ట పరిధిలో వ్యవమరించారన్నారు. ఈనెల 14న సాయంత్రం 7.30గంటలకు వల్లూరు పీఎస్ క్రైం నెం.21/2023 కేసులో మాజీ ఎమ్మెల్సీ రవీంద్రనాథ్‌రెడ్డిని అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు చేసిన సమయం నుంచి కోర్టులో హాజరుపరచడానికి పోలీసులకు 24 గంటల సమయం ఉన్నా కూడా అన్నీ లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేసి వైద్య పరీక్షలు నిర్వహించి పోలీసులు కేవలం 3 గంటల్లోనే మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. పోలీసు అధికారులకు అలాంటి దురుద్దేశమే ఉంటే అరెస్టు చేసిన సమయం నుంచి 24 గంటలు తీసుకునే అవకాశం ఉన్నప్పటకీ నిక్కచ్చిగా విధులు నిర్వర్తించే క్రమంలో మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినప్పటికీ నిరాధారమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరం. ఆ ప్రముఖ రాజకీయ నాయకుడు పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని చెప్పడం తగదని జనవరిలో నమోదైన కేసులో అంటూ ఒక మాట, అప్పటికప్పుడు కేసు నమోదు చేసినట్లు మరో మాట పొంతన లేకుండా రెండు నాల్కల ధోరణితో మాట్లాడడం అతని స్థాయికి తగదన్నారు. ఏఎస్పైకి తగిన గాయంపై మే నెలలో డాక్టర్ నుంచి బలమైన గాయమైనట్లు వచ్చిన ధ్రువీకరణ పత్రం ఆధారంగా అదనంగా మరో సెక్షన్‌ను చేర్చడం జరిగింది తప్ప ఎలాంటి తప్పుడు కేసులు నమోదు చేయలేదన్నారు. ఆయన కల్పితాలు జోడించి నిరాధార ఆరోపణలు చేయడం పోలీసులపై నిందలు ఆపాదించడం ఏమాత్రం సరైంది కాదన్నారు. కల్పితాలతో పోలీసు శాఖ మనోస్థైర్యాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నించిన ప్రముఖ రాజకీయ నాయకుడికి జిల్లా పోలీసు శాఖ తరుపున లీగల్ నోటీజులు జారీ చేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చి దిద్దాలి

**టోల్ ఫ్రీ నెం.112, 1098.-కంట్రోల్ రూమ్ నెం. 8045219131, 8045219132, 8045219133 లకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.**

**:: జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు::**

లి లిబాల్యవవాహ నిర్మూలనకు హాజరైన వారందరితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.కడప, నవంబర్, 23 :- జిల్లా లో బాల్య వివాహాల నిర్మూలన కు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత వహించి, జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సభాభావన్ లో బేటి బచావో - బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలపై జిల్లా స్థాయి వర్క్ షాపును జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు సంబంధిత అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి విజయ్ రామ రాజు మాట్లాడుతూ... జిల్లాలో బాల్య వివాహాల నమోదుకు "0" శాతానికి తీసుకురావాలని.. ఆ దిశగా బాల్య వివాహ నిరోధక కమిటీ సభ్యులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు నిరోధించే.. కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుండే పటిష్టంగా అమలు చేయాలన్నారు. 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలను నిర్వహించే తల్లిదండ్రులు, సహకరించే పెద్దలు, వివాహం చేసుకునే అబ్బాయికి కూడా.. బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హులే.. అన్న విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచే బాధ్యత మహిళా పోలీసులపై ఉందన్నారు.

ఈ కార్యక్రమములో జిల్లా యందలి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఐ.సి.డి.యస్. సూపర్ వైజర్లు, మహిళా పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మత పెద్దలు మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగము సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్టీసీకి జిల్లాలో పెరిగిన ఆదాయం రూ.4కోట్లు




పీలేరు, నవంబరు 23 ప్రభాతవార్త:
అన్నమయ్య జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఈఏడాది రూ.4కోట్లు ఆదాయం వచ్చిందని జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి రాము తెలిపారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపోను తనిఖీచేశారు. అనంతరం బస్టాండులో పెచ్చులూడుతున్న పైకప్పును , ప్రయాణికులు వచ్చి వెళ్లే దారిని పరిశీలించారు. అనంతరం కార్గో కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కార్గో సిబ్బందికి ఆదాయం పెరగడానిక సూచనలు, డోర్‌డెలివరీ బుకింగ్ పెంచాలని సూచించారు. డీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం అక్టోబరు నాటికి రూ.170 కోట్లు ఆదాయం వచ్చిందని, ఈఏడాది ఆది రూ.174 కోట్లకు చేరుకుందన్నారు. ప్రజా రవాణా పరిధిలో గతంలో 57,400,000 కిలోమీటర్లు కాగా, ప్రస్తుతం అది 54,10,000 కిలోమీటర్లకు తగ్గిందని అన్నారు. అలాగే ఈపీకే కూడా 41.21 నుంచి 42.40 శాతంకు పెరిగిందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల నిర్వహణలో మదనపల్లె-1 డిపో ప్రథమస్థానం, మదనపల్లె-2 ద్వితీయ స్తానం, పీలేరు తతీయ స్థానంలోను, రాజంపేట , రాయచోటి నాలుగు, ఐదవ స్థానాలలో ఉన్నాయన్నారు. ఈనెల తిరువన్నామలై గిరి ప్రదర్శనకు వెళ్లే భక్తుల కోసం జిల్లా నుంచి 35 ప్రత్యేక బస్సులు నడపాలన్నది లక్ష్యంకాగా ఇప్పటివరకు 23 బస్సులుకు ప్రయాణికులు సీట్లు రిజర్వు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే శబరిమలైకు వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు సౌకర్యంగా గత ఏడాది 30 ప్రత్యేక బస్సుల నడపాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రయాణికులకు సౌకర్యంగా ఆర్టీసీ బస్టాండులో మౌలిక సదుపాయాల కల్పన కోసం కషిచేస్తున్నామన్నారు. పీలేరు డిపో పరిధిలోని కలకడలో 7 మరుగుదొడ్లు నిర్మాణానికి రూ.8లక్షలు నిదులు మంజూరైయ్యాయన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆర్టీసీ బస్టాండులో పైకప్పు పెచ్చులు ఊడడం జరుగుతుందని దీనివల్ల ప్రయాణికులకు కూడా ప్రమాదం ఉండవచ్చని దీని మరమ్మతులతో పాటు మరుగుదొడ్లు నిర్మాణానికి గతంలో పంపిన ప్రతిపాదనలను పున: పరిశీలించాలని సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. త్వరలోనూ పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పీలేరు డిపో మేనేజరు బండ్లకుమార్, సీఐ సుబ్బమ్మ, ఆర్టీసీ ఉద్యోగులు కార్మిక నాయకులు ప్రయాణికులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేయాలి

**- అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో తప్పనిసరిగా నిర్వహణ**

**- యాత్ర విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్**



రాయచోటి, నవంబరు 23, ప్రభాతవార్త: జిల్లాలో త్వరలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించనున్న నేపథ్యంలో యాత్ర విజయవంతానికి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహించనున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందజేస్తున్న సహాయం, సంక్షేమ పథకాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో జిల్లా స్థాయిలో కలెక్టర్ ఛైర్మన్‌గా, 36 శాఖల జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్ణీత షెడ్యూలు ప్రకారం జనవరి 26 వరకు వవికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాలు ఒక వేడుకగా జరగాలన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు కూడా అర్హులకు అందజేసే అవకాశంఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# వాసవి అపార్ట్‌మెంటు వద్ద డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేయాలి

**:10 సంవత్సరాలుగా అపార్ట్‌మెంటు వద్ద డ్రైనేజీ కాలువలు లేక ఇబ్బందులు**

**:డ్రైనే జీ కాలువ నిర్మాణానికి కృషిచేయాలని ఎమ్మెల్సీకి వినతి**



బద్వేలుఅర్బన్ ,నవంబర్23 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులోని వాసవి అపార్ట్‌మెంటు వద్ద సుమారు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. అపార్ట్‌మెంట్ నిర్మానం చేపట్ట దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్నా మున్సిపాలిటీ వారుఅవసరమైన కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో ఇప్పటికీ పలు దఫాలుగా సంబంధిత నాయకులు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎలాంటి ప్రయోజనం లేదని వాసవి అపార్ట్‌మెంటు అధ్యకులు పీవీఎస్ .ప్రసాద్, సెక్రటరీ తుమ్మలపెంట సురేష్ బాబు, దొంతంశెట్టి సురేష్ కుమార్, పత్తి నాగేంద్ర ప్రసాద్, సునీల్‌కుమార్, చాటకొండు వెంకటసుబ్బయ్య, సగళాసురేష్ బాబుతో పాటు పలువురు అపార్ట్‌మెంటు వాసులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు సీఎం కావాలనే కార్యక్రమానికి విచ్చేసిన డీసీ.గోవిందరెడ్డి దృష్టికి పలువురు ఆర్యవైశ్యులు అపార్టుమెంటు వద్ద దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ డ్రైనేజీ కాలువల నిర్మాణ విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. ప్రతి సంవత్సరం లక్షరూపాయలు పైబడి మున్సిపాలిటీకి అపార్ట్‌మెంటు నుంచి క్రమం తప్పక పన్ను చెల్లిస్తున్నామని అయితే తమకు డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టకపోవడం వలన అపార్ట్‌మెంటు వద్ద మురుగునీరంతా స్థంభించి అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పరిష్కరించాలని కోరారు. ౧. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, రాగిమాను ప్రతాప్‌కుమార్ , శివయ్య, మౌలాలితో పాటు మార్కెట్‌యార్డు మాజీ వైస్ ఛైర్మన్ వాకమళ్ల బాబుతో పాటు పలువురు ఆర్యవైశ్యులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నాబిడ్డను బ్రతికించండి సారూ... దాతలను వేడుకొన్న తండ్రి

మదనపల్లెక్రైం, నవంబర్ 23 ప్రభాతవార్త :
అనారోగ్యంకు గురై ఊరిపితిత్తులు పాడైపోయి వైద్యం ఖర్చుల కోసం దాతలను ఆర్థికసాయం చేయాలని ఓ తండ్రి వేడుకొంటున్నాడు. తీవ్ర అనారోగ్యంతో బెంగుళూరులోని వైట్‌ఫీల్డ్ ఏస్తర్ ఆసుపత్రి చికిత్స పొందుతున్న తన కుమారుడు కెవి.కిరణ్‌కుమార్ వైద్యానికి ఆర్థికసాయం అందించాలని పట్టణంలోని మంజునాథ్‌కాలనీకి చెందిన వాసు దాతలను వేడుకొన్నారు. స్తానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను కూలిపనులు చేసి జీవనం సాగిస్తున్నానమని తన కుమారుడు బిల్డింగ్ ఎలక్ట్రిషిన్ పనిచేసుకొంటూ జీవిస్తున్నామని తెలిపారు. జ్వరంబారిన పడి తీవ్ర అస్వస్థకు గురయ్యాడన్నారు. దీంతో తిరుపతికి తీసుకెళ్ళి ఆసుపత్రిలో చూపించగా వైరస్‌కారణంగా ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయని తెలిపారు. మెరుగైన వైద్యంకోసం బెంగుళూరుకు తీసుకెళ్లి ఆసుపత్రిలో ఇప్పటికే రూ.22లక్షలు ఖర్చు అవుతుందన్నారు. ఇంకా రూ.13లక్షలు వరకు బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. మావద్ద ఆర్థికస్థోమత లేక దాతల సాయం కోరుతున్నట్లు పేర్కొన్నారు. దాతలు సాయం చేయకోరు వారు అకౌంట్‌నెంబర్ 62262453689కు వేయాలని లేదా సెల్‌నెంబర్ 9000924458కు ఫోన్‌పే నెంబర్‌కు నగదు పంపి ఆదుకోవాలని తెలిపారు.




# ఎస్సీలకు అన్యాయం చేస్తున్న జగన్ సర్కార్


**- బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్రష అధ్యక్షులు గుడిసె దేవానంద్,బీజేపీ నేతలు వంగల శశిభూషణ్‌రెడ్డి, బాలకృష్ణ**



కడప కార్పొరేషన్, నవంబరు 23, ప్రభాతవార్త: రాష్ట్రంలో 1.10కోట్ల మంది ఎస్సీ జనాభాను జగన్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తోందని సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా అన్యాయం చేస్తోందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్‌లు విమర్శించారు. ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు, స్మశాన వాటికలు ఏర్పాటు చేయలేదని ఉద్దేశపూర్వకంగా ఎస్సీలను 20 ఏళ్ల వెనక్కి నెట్టేసిందని మండిపడ్డారు. గురువారం ఆయన కడప పర్యటనకు విచ్చేశారు. రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని కడపలో దాదాపు 200 బైకులతో మోదీ దళిత బైక్ ర్యాలీ చేపట్టారు. బీజేపీ, ఎమ్మార్పీఎస్ నేతలు ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఏపీలో 1.40కోట్ల మందికి ప్రతి నెలా 5 కిలోల బియ్యం కేంద్రం అందిస్తోందన్నారు. 52 లక్షల గృహాలకు 22వేల కోట్ల రూపాయలు ఉచితంగా మంచినీటి కుళాయిలు మోదీ సర్కార్ ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, కడప జిల్లా అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, ఎస్సీ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జి బత్తల శ్రీనివాసులు, జోనల్ ఇన్‌ఛార్జి అనంత కేశవ, రవీంద్ర నగర్ మండల అధ్యక్షులు హరినారాయణ, జిల్లా కార్యదర్శి వాలివాహన, జిల్లా కార్యాలయం కార్యదర్శి లక్ష్మణరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జిల్లా హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సగినాలకు మాతృవియోగం

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు నాయకులు**



ఓబులవారిపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఆర్ఆర్-4 గ్రామానికి చెందిన ఏపీఎండీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సగినాల సుబ్రమణ్యంకు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి అలివేలి మంగమ్మ మృతి బాధాకరమని పలువురు వైసీపీ నాయకులు, ఈ కార్యక్రమంలో తల్లెం వెంకటరమణారెడ్డి, లక్ష్మీనారాయణ, పోతుల తల్లి భరతకుమార్‌రెడ్డి, గునిపాటి చెన్నరాయుడు, కల్లా చలపతి, గల్లా వెంకటరమణ, పోకూరి మురళీ, ఏపీఎండీసీ అధికారులు, కార్మికులు, మంగంపేట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుడా ఛైర్మన్ వివాహ వేడుకలలో పలువురు నాయకులు



బద్వేలు అర్బన్ , నవంబర్23 ప్రభాతవార్త :
కుడా ఛైర్మన్ సింగసాని గురుమోహన్ వివాహ వేడుకలను గురువారం ఆర్ ఆర్ కన్వెన్షన్ మండపంలో నిర్వహించారు.ఈ వివాహ వేడుకలకు మున్సిపల శాఖామంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ, మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి , టీడీపీ యువనేత రితేష్ , మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీఎన్. ప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి.సుబ్బారావు, యోగివేమన విశ్వ విద్యాలయం ఈసీ.మెంబర్ కొండపల్లి సుబ్బారావు, పాటు జి ల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, వైసీపీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాలొ ్గన్నారు. ఈ సందర్భంగా గురుమోహన్, దంపతులు వచ్చిన అతిథులను సాదరంగా ఆహ్వానించారు. అలాగే వివాహ వేడుకలను అందరూవైభవంగా నిర్వహించిన ఈ వివాహ వేడుకను తిలకించేలా ప్రత్యేక స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు.

# జగన్ రాష్ట్రషంలో నియంత పాలన

- రాచమల్లు అవినీతి, దౌర్జన్యాలు ప్రశ్నించినందుకే నన్ను జైలుకు

- ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



కడప వైద్యవిభాగం, నవంబరు 23, ప్రభాతవార్త: సీఎం జగన్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. హత్య అభియోగంపై కడప సెంట్రల్ జైలులో ఉన్న ఆయన బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రశ్నించినందుకే నాపై 17 కేసులు నమోదు చేయించారని తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రొద్దుటూరును అవినీతి, దౌర్జన్యం, మట్కా, గుట్కాలకు కేరాఫ్‌గా మార్చారన్నారు. ప్రొద్దుటూరులో నిరంతరం శాంతిభద్రతలకు పోరాటం చేస్తానని తెలిపారు. ఇరువురు ఘర్షణ పడితే, తాను కత్తి ఇచ్చి పంపానని నాపై కేఉ నమోదు చేయించడం దుర్మార్గమన్నారు. 2024లో రాచమల్లు రాజకీయ చరిత్ర తిరగబడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, నేతలు పాల్గొన్నారు.

# వైస్ జగన్ ను మళ్ళీ సిఎం చేసుకుందాం.

## ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించి ఆయనను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కృష్ణాపురం సచివాలయ పరిధిలోని 24,1వార్డులలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరము సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల సూచిక బోర్డుతో పాటు పార్టీ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి. వార్డు ఇన్చార్జి రఘురామయ్య. చాపల షరీఫ్. పట్టణ అధ్యక్షుడు కె.సి లింగన్న కౌన్సిలర్లు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలోనే వైద్యం - వ్యవసాయానికి జగన్‌హయాంలో పెద్దపీట

## జ్యోతి విలేజ్ క్లీనిక్ ప్రారంభంలో ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, నవంబరు 23 ప్రభాతవార్త
రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో విలేజ్ క్లీనిక్‌ల ద్వారా ప్రజలకు వైద్యం, రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన పనులను రైతుభరోసా కేంద్రాల్లోనే పూర్తి చేసే కార్యక్రమం విప్లవాత్మకమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం సిద్దవటం మండలంలో జ్యోతి గ్రామంలో విలేజ్ క్లీనిక్‌ను ప్రారంభించారు. పొన్నోలు కొత్తపల్లెలో రైతుభరోసా కేంద్రాన్ని, మాచుపల్లె, సిద్దవటంలలో గ్రామ సచివాలయాలను ఎమ్మెల్యే, సిద్దవటం పార్టీ ఇన్‌ఛార్జి మేడా మధుసూదన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అందులో భాగంగానే వై నీడ్ జగనన్న కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను పలుచోట్ల ఆవిష్కరించారు. సిద్దవటం మండల పరిషత్ సభాభవనం రీమోడలింగ్ తర్వాత కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి శ్రీకాంత్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షలు జ్యోతి జగదీశ్వర్‌రెడ్డి, మార్కెట్‌కమిటి ఛైర్మన్ దీపం లక్ష్మీదేవి, మండలపార్టీ ఉపాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ జవహర్‌బాషా, తహశిల్దారు లక్ష్మీదేవి, ఎంపిడిఒ జవహర్‌బాబు, పలువురు వైసిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో ప్రొద్దుటూరు కు మహర్దశ




పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి
ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 23 ప్రభాతవార్త
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో గ్రామీణ ప్రాంతాలలోగతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి జరుగుతుండడంతో ప్రొద్దుటూరుకు మహార్దశ పట్టుకుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్ జిల్లా వాసి కావడం తో ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి కి తోడ్పాటునందిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు పాలకుడిని ప్రజలు విజ్ఞత ఎన్నుకోవాలి


## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




ప్రొద్దుటూరు నవంబర్ 23 ప్రభాతవార్త
రాష్ట్రంలో భవిష్యత్తు పాలకూడిని ఎన్నుకునే సమయం ఆసన్నమైందని ఎన్నికల సమయంలో ప్రజలకు సేవ చేసిన వారు ఎవరని విజ్ఞతతో ఆలోచించి సరైన నాయకుడిని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపల్ పరిధిలోని రెండవ సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగడాల దస్తగిరి కౌన్సిలర్ కమల్ భాష సభ్యులు మల్లికార్జున యాదవ్ వైసీపీ నాయకులు రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# భూ సమస్యల పరిష్కారంపై ప్రక్షాళన

**- అర్హులైన నిరుపేదలకు భూములందేలా కృషి చేస్తాం- తహసీల్దార్ పుల్లారెడ్డి**



ఓబులవారిపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలంలో కొన్ని పంచాయతీలు భూ సమస్యలు అధికంగా ఉన్నాయని క్షేత్రస్థాయిలో భూ సమస్యలపై ప్రక్షాళన చేపట్టి అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ భూములు అందేలా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఓబులవారిపల్లె తహసీల్దార్ పుల్లారెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల స్థాయి నాయకులు భూ సమస్యలపైన ప్రక్షాళన చేపట్టి రైతులు మధ్య సమన్వయం కుదిరించి రెవెన్యూ రికార్డులు ప్రకారం భూములు అందేలా చూస్తామని ఈ ప్రక్షాళనలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారి నిర్ణయాల మేరకు మండలంలో భూ సమస్యలు లేకుండా చూస్తామన్నారు. అంతేకాకుండా జడ్‌హెచ్‌డీసీ భూములు చిన్నఓరంపాడు, పెద్దఓరంపాడు మరియు వై.కోట, గాదెల, బాల్‌రెడ్డిపల్లి పంచాయతీలలో ఉన్న మిగులు భూములను పరిశీలించి అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.


# రేషన్ బియ్యం సరైన సమయంలో ప్రజలకు అందించండి



ప్రొద్దుటూరు నవంబర్ 23 ప్రభాతవార్త
ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలో ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం సరియైన సమయానికి అందక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వాహనదారులు సక్రమంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మండల తహసిల్దార్ కు ఆయన వినతి పత్రం అందజేశారు. పంచాయితి పరిధిలో దాదాపుగా 28 వేల మంది జనాభా ఉన్నారని, వారిలో ఎక్కువగా మధ్యతరగతి, దిన కూలీలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు.

# మున్సిపల్ స్థలం ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

బిజెపి పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర రావు



ప్రొద్దుటూరు నవంబర్ 23 ప్రభాతవార్త
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని రామేశ్వరం పొలంలో ఉన్న స్థలంలో ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్ర రావు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి బీజేవైఎం అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి నరసింహ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 26న వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం, జ్వాలా తోరణం - 27న కోటి దీపోత్సవ కార్యక్రమం

రాయచోటి రూరల్, నవంబరు 23, ప్రభాతవార్త: పవిత్ర కార్తీక మాస ఉత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26న కార్తీక పౌర్ణమి సందర్భంగా రాయచోటి పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో సాయంత్రం 4 గంటలకు శ్రీ వీరభద్రస్వామి భద్రకాళీ దేవిల కల్యాణోత్సవం, సాయంత్రం 6 గంటలకు జ్వాలా తోరనం కార్యక్రమం ఉంటాయని ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డీవీ రమణారెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న సోమవారం వేకువజామున గ్రామ మహిళలచే కోటి దీపోత్సవవ పూజా కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు.